పదిహేడేళ్ళ ప్రాయంలో

వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ సాధించిన విజయపరంపర

పుష్కలమైన పంటలతోనూ, పరిశ్రమలతోనూ సోషలిస్టు పరివర్తనవైపు పురోగమనం

అది 1945 సెప్టెంబరు 2 వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రాదుర్భవించిందని అధ్యక్షుడు హోచిమిన్ ప్రపంచాని కంతకి చాటిన రోజది.

వియత్నాం ప్రజలూ, స్వాతంత్ర్య కాముక ప్రపంచప్రజలూ ఎంతో ఉల్లాసంతో ఆసియా ఖండంలోని ఈ చిన్న నూతన రిపబ్లిక్‌కు స్వాగతం పలికిన రోజది.

ఆనాటినుంచీ వియత్నాం సోషలిస్టు పునాది నిర్మించుకుంటూ శరవేగంతో పురోగమించింది. శాంతియుత విదేశాంగ విధానాన్ని చేబట్టి, శాంతియుతంగా తన భూభాగాలన్నిటినీ తిరిగి వశ్యపరచుకున్నది.

ఒక్క జాతిచరిత్రలో, పదిహేడేళ్ళంటే అతి స్వల్పకాలం. ఈ పదిహేడేళ్ళలో కూడా తొమ్మిదేళ్ళు - 1946 నుంచి 54 వరకూ - ఫ్రెంచి సామ్రాజ్యవాదంతో వియత్నాం హోరాహోరీ పోరాడవలసివచ్చింది. ఆ తర్వాత 1954 లో జెనీవా ఒడంబడిక జరిగి దేశం తాత్కాలికంగా విభజిత మయింది.

సామ్రాజ్యవాద విశాదం 80 ఏళ్ళు మూలుగులన్నీ పీల్చివేయడంతో చిక్కిశల్యమైనదై, వియత్నాం వెనకబడ్డ వ్యవసాయిక దేశంగా ఉండిపోయింది. ఆరోజుల్లో, చెప్పుకోదగ్గ పరిశ్రమ ఒక్కటీ ఉండేది కాదు అసలే అంతంత మాత్రమైన యీ ఆర్థిక వ్యవస్థకూడా రెండో ప్రపంచ మహాసంగ్రామంతో ఇంకా చితికి పోయింది.

రెండో ప్రపంచయుద్ధ సమయంలో వేలాది ఎకరాల భూమి బీడుపెట్టబడింది, వేలాది ఓడలు ధ్వంసమైపోయాయి. అసంఖ్యాకమైన వ్యవసాయ పరికరాలు విరిగిపోవటమో, తగలబెట్టబడటమో జరిగింది. ఎన్నో నీటి వనరులు ధ్వంసమయ్యాయి. చేతివృత్తులు నిర్మూలనమై లక్షమంది నిరుద్యోగులయ్యారు. ముడిసరుకునూ, నిపుణులైన పనివారినీ, యంత్రాలనూ తరలించుకుపోవడంతో ఉన్నకొద్దిని గనులు, ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. రైల్వేలన్నీ ఛిన్నాభిన్నమయ్యాయి. రోడ్లు దెబ్బతిన్నాయి. అనేక కాల్వలూ, పడవలూ విధ్వంసమై జలమార్గాల గుండా జరిగే రవాణా కూడా మూలపడింది.

ఇదిలావుండగా, దేశంలోని అనేక మంది కార్యకర్తలకు పరిశ్రమల మేనేజిమెంటు విషయంలో ఇసుమంతికూడా అనుభవమూ, పరిజ్ఞానమూ లేకుండా వుండింది.

ఇటువంటి పరిస్థితుల్లో అనేక సహజ వనరులు, దీక్షతో కష్టించి పనిచేసే కార్మికులన్నీ సమీకరించగల అండదండలూ, అంగబలమూ, సోషలిస్టు దేశాల నిస్వార్థ సహాయమూ ఇవన్నీ శీఘ్రగతిని వియత్నాం అభివృద్ధి చెందడానికి తోడ్పడ్డాయి. తత్ఫలితంగా వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ సోషలిస్టు పరివర్తనవైపు పురోగమించటం సాధ్యమైంది.

1955 లో వ్యవసాయ - పారిశ్రామిక రంగాలకు సంబంధించిన మొత్తం ఉత్పత్తిలో చేతి పరిశ్రమలతోసహా పారిశ్రామికోత్పత్తి 16.9 శాతంకాగా 1961 నాటికి ఇది 43.5 శాతందాకా పెరిగింది ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేనాటికి ఇది 50 శాతానికి అధునిక పారిశ్రామిక - వ్యవసాయిక దేశంగా వియత్నాం విపరిణామం చెయ్యగలదు.

1955 లో వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ సోషలిస్టు పరివర్తనవైపు పురోగమించటం సాధ్యమైంది.

1955 లో వ్యవసాయ - పారిశ్రామిక రంగాలకు సంబంధించిన మొత్తం ఉత్పత్తిలో చేతి పరిశ్రమలతోసహా పారిశ్రామికోత్పత్తి 16.9 శాతంకాగా 1961 నాటికి ఇది 43.5 శాతందాకా పెరిగింది. ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేనాటికి ఇది 50 శాతానికి అధునిక పారిశ్రామిక - వ్యవసాయిక దేశంగా వియత్నాం విపరిణామం చెయ్యగలదు.

ఉత్పత్తి పెరుగుదల

1955 - 61 మధ్య కాలంలో విద్యుచ్ఛక్తి 53 మిలియన్ల కిలోవాట్ గంటల నుంచి 276 మిలియన్లకు పెరిగింది.

పి మెంటు 8500 టన్నుల నుండి 4,52,600 టన్నులకు పెరిగింది. బొగ్గు 6,41,000 టన్నులనుండి 25,95,000 టన్నులకు పెరిగింది. జవుళి ఉత్పత్తి 80,00,000 మీటర్లనుండి 9,8,,00,000 మీటర్లకు పెరిగింది. ఇనుము - ఉక్కు ఏటా 2 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతోంది.

పుష్కలమైన పంటలు

వ్యవసాయంలోకూడ ఎన్నో ముఖ్యమైన మార్పులు వచ్చాయి. కరువుకాటకాలనేవి గతకాలపు కథలుగా తయారయ్యాయి. 88 శాతం కుటుంబాలు వ్యవసాయోత్పత్తి సహకారసంఘాల్లో సభ్యత్వం కలిగివున్నాయి. సాగుభూమిలో 70 శాతానికి నీటివసరులు యేర్పడ్డాయి. ఆహార ధాన్యాలు 1939 లో 26 లక్షల టన్నులు, 1955 లో 39 లక్షల టన్నులూ ఉత్పత్తికాగా 1961 లో 55 లక్షల 30 వేల టన్నులు ఉత్పత్తి అయ్యాయి.

దీంతో ఉత్తరవియత్నాంలో ఆహార సమస్య అనేది లేకుండా పోవటంవల్ల వాణిజ్యపంటలు, ఫలవృక్షాలు, పశుసంపదాభివృద్ధి, అటవీ సంపద్నియోగం వగైరాలపై కేంద్రీకృతకృషి జరుగుతోంది.

పారిశ్రామిక - వ్యావసాయిక అభివృద్ధితోపాటు రవాణా సదుపాయాలు దేశీ-విదేశీ వ్యాపారాలు, ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానమూ శీఘ్రగతిని వృద్ధిపొంది ప్రజానీకానికి కొత్తజీవితాన్ని రూపొందిస్తున్నాయి.

జాతీయాదాయం పెరుగుదల

ఉత్తరవియత్నాం ప్రజలకు ఇప్పుడు సరిపడినంత తిండి - గుడ్డ - యిల్లూ వున్నాయి. వారి కొనుగోలుశక్తి పెరిగింది. వినియోగవస్తువులు పుష్కలంగా లభ్యమౌతున్నాయి. విద్యాసౌకర్యాలు పెరిగాయి. అందరికీ పనిపాటలు చూపి, నిరుద్యోగం నిర్మూలించబడుతోంది. స్త్రీలకు పురుషులతోపాటు సమాన ప్రతిపత్తి చేకూర్చబడింది. 1957 నాటికన్నా జాతీయాదాయం 23.6 శాతం పెరిగింది. తలసరి ఆదాయం 18 శాతం పెరిగింది. కార్మికుల, ఉద్యోగుల నిజ వేతనాలు 1955 కన్నా 37 శాతం హెచ్చాయి. రైతుల రాబడి 1957 కన్నా 15 శాతం హెచ్చింది.

వీటితో పాటు ప్రజల సాంస్కృతిక-సాంఘిక సంక్షేమ కార్యకలాపాల్లో కూడా చాల గొప్ప మార్పులు సంభవించాయి.

నిరక్షరాస్యతా నిర్మూలన

ఫ్రెంచిసామ్రాజ్యవాదుల పాలనలో 95 శాతం ప్రజలు నిరక్షరాస్యులు, నేడు నిరక్షరాస్యత పూర్తిగా నిర్మూలనమైంది. వలస విద్యావిధానం స్థానంలో జాతీయమూ, శాస్త్రీయమూ, ప్రజాతంత్రకమూ అయిన విద్యావిధానం అమలు జరుగుతోంది. 1939 లో వియత్నాం అంతా కలిపి 5, 67, 800 మంది బడిపిల్లలుంటే, ఒక్క ఉత్తర వియత్నాంలోనే 1955 లో 7, 16, 100 మంది, 1961 లో 23 లక్షల మంది విద్యార్థులున్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు 1939 లో మొత్తం వియత్నామంతా కలిపి 600 మంది అయితే, ఒక్క ఉత్తరవియత్నాంలోనే 1961 లో 16 వేలమంది వున్నారు.

80 శాతం గ్రామాల్లో వైద్య కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. ఆరోగ్య సదుపాయాలు అధికం చేయబడ్డాయి. ఫలితంగా 3 శాతంగావున్న మరణ సంఖ్య 0.5 శాతంకన్నా తగ్గింది.

ఈ తీరుగావియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ స్వదేశంలో సోషలిజాన్ని నిర్మించుకుంటూ శాంతియుత సహజీవనం ప్రాతిపదికగా విదేశాంగ విధానాన్ని రూపొందించుకొని వివిధ దేశాలతో, ముఖ్యంగా ఆసియా-ఆఫ్రికా-లాటిన్ అమెరికా దేశాలతో సత్సంబంధాలు విస్తృతపర్చుకుంటున్నది. ఆగ్నేయాసియాలో శాంతి సంరక్షణకై రెండు జెనీవా సభల్లోనూ ఉత్తర వియత్నాంఅవలంభించిన ధోరణి ప్రశంసనీయం. ఇదే ధోరణి అవలంబించి వియత్నాం అంతటినీ తిరిగి సమైక్యపర్చడానికి కూడా ఉత్తర వియత్నాం ప్రయత్నిస్తోంది.

"మన పార్టీ మన ప్రజలూ సన్నిహితంగా ఒక బలీయమైన కూటమిలోకి ఐక్యమవుతున్నారు. మనం సృష్టిస్తున్నాం; నిర్మిస్తున్నాం; పరోగమిస్తున్నాం. విజయపరంపరలతో సాగిపోతున్న మన క్షేత్రియాత్రను ఏశక్తీ అడ్డుకోలేదు" అని 1960 సెప్టెంబరు 10 వ తేదీన వియత్నాం వర్కర్లు పార్టీ తృతీయ మహాసభను ముగింపుచేస్తూ ఉ. వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ చెప్పిన వాక్యాలు గమనించదగినవి.

ఉత్తర వియత్నాం ప్రజానీకంలో పాదుకున్న ఈ అచంచల దృఢ విశ్వాసమే తమ దేశరూపు రేఖల్ని దిద్దుకోడానికి ఎంతో సహాయ పడింది. ఇటువంటి నమ్మకంతోనే ఉత్తర వియత్నాంలోనిసోషలిస్టు కార్మిక ప్రజలు ఉత్తమ జీవితాన్ని నెలకొల్పుకోటంకోసం తమ సృజనాత్మక శ్రమ శక్తిని వినియోగిస్తూ శాంతియుతంగా మాతృదేశాన్ని తిరిగి వశ్యపరుచుకోటానికి కృషి చేస్తున్నారు.

ఈ మహత్తర యత్నంలో వియత్నాం ప్రజలకు విజయపరంపరలు కలుగుగాక అని శుభాకాంక్ష లందజేద్దాం.



ఉత్తర వియత్నాంలో ఇటీవల నిర్మించిన సోప్ ఫ్యాక్టరీ

స్వీకారం

అధావంలో అబల

(నవల)

రచన: ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

పుటలు 175 : వెల రు 3-00

దొరకుచోటు: నవ్యభారతి

760 హిమాయత్‌నగర్, హైదరాబాద్

♦ ♦ ♦

బాబు

(కథానికల సంపుటి)

రచన: ఆకుండి నారాయణమూర్తి

పుటలు: 152 వెల: రు 1-50

దొరకుచోటు: సి. హెచ్. ప్రభాకరరావు, బుక్కు సెల్లర్, మక్కువ - శ్రీకాకుళంజిల్లా.

♦ ♦ ♦

నీవు చేయగల

50 పేక తమాషాలు

రచన: ఆల్ రౌండ్ మెజీషియన్. కలియుగార్జున.

ఆచార్య జి. డోలాండ్

పుటలు: 46 వెల; రూపాయి

దొరకుచోటు: జి. కన్న బాబు, ఏలూరు.

* * *

స్త్రీపాత్రలేని నాటికలు

శ్రీనివాసచక్రవర్తి రచించిన, లోభి (నాటిక) 32 పేజీలు వెల 75 న. పై. గన్నిశెట్టి వెంకటేశ్వరరావు రచించిన శశికళ (36 పేజీలు వెల 75 న. పై.) పిచ్చిరాజు ఇంటర్వ్యూ (40 పేజీలు వెల 73 న. పై.) మాతృదేవోభవ (40 పేజీలు - వెల 75 న. పై.) మల్లాది వెంకటకృష్ణశర్మ, రచించిన ప్రేమసాగర మథనం (పేజీలు 32 - వెల 75 న. పై.), తెరలో కురుక్షేత్రం (పేజీలు 32 - వెల 75 న. పై.). అప్సు పత్రం (పేజీలు 36 - వెల 75 న. పై.) స్త్రీపాత్ర లేని యీ నాటికలన్నీ దొరకుచోటు: జయంతి పబ్లికేషన్సు గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2

సోవియట్ రష్యాలో స్వయంచాలక నావ

ఈమధ్య సోవియట్ రష్యాలో, కెప్టెన్‌గాని, నావికులు గాని, మోటారు మెకానిక్కులుగాని ఎవ్వరూ లేకుండా స్వయం చోదకయంత్రాలతో డీసెల్ మోటారు ఒకటి ప్రయాణంచేసింది.

మలుపులు తిరగవలసి వచ్చినచోట నేర్పుగా తిరుగుతూ, సుడిగుండా లున్నచోట చాకచక్యంగా తప్పుకుంటూ, లోతు పాతులు గమనించి వీలైనచోట వడిగాను—నీలుగానిచోట మెల్లగాను ప్రవాహాని కనుగుణమైన గమనం ఏర్పర్చుకొని, అది చూడముచ్చటగా ప్రయాణంచేసింది

దీంట్లో అమర్చివున్న అనేక పరికరాలద్వారా ఎప్పటికప్పుడు వస్తూవుండే సిగ్నల్సుతో ఒక యంత్రం ఈ ఓడను నడుపుతూ వుంటుంది.

దీన్ని ఆధారం చేసుకొని నమలలో పెద్దఎత్తున స్వయంచాలక ఓడల్ని ఏర్పాటుచేయడానికి కీవ్‌నగరంలోని పరిశోధకులు బృహత్ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు.

విశాలాంధ్ర

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చట్టాలలోని అవకతవకలు

ఉన్న మంచివాటినికూడా సరిగ్గా అమలు జరపనీ కారణంగా కార్మికుల దుస్థితి

ఆంధ్రదేశం పారిశ్రామికంగా ఎంతగానో వెనుకబడి వుంది. ప్రభుత్వం త్వరితగతిని మన రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయడంలో విఫలమవటమేగాక, వున్న పరిశ్రమల్లో కూడా కార్మికుల, ఉద్యోగుల పని పరిస్థితుల్ని బాగుపరచలేకపోతోంది చేసిన చట్టాలను సక్రమంగా అమలు జరపకలేక పోతోంది. ఈ విషయాలన్నింటినీ రచయిత ఈ వ్యాసంలో వివరించారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రం కావడంతో సామాన్య ప్రజానీకం చాల నికృష్ట జీవితం గడపవలసి వస్తోంది. పారిశ్రామికాభివృద్ధి గల రాష్ట్రాలలో ప్రజల జీవన ప్రమాణం హెచ్చు స్థాయిలో వుంటుంది. వేతనాలు, పని, జీవిత పరిస్థితులు మెరుగుగా వుంటాయి.

ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశ్రమలు తక్కువ కావడంవల్లనూ, మిగిలిన చిన్న పరిశ్రమలలో హెచ్చుభాగం సంవత్సరంలో ఎక్కువ కాలం మూతపడి వుండే సీజనల్ పరిశ్రమలు కావడంవల్లనూ, నిరుద్యోగం చాలా తీవ్రంగా వుంది. ఉద్యోగాలున్నవారిలో కూడా హెచ్చు మంది కి సంవత్సరంలో 2 మాసాల నుండి 6 మాసాలవరకు మాత్రమే పని లభ్యమవుతోంది. లభ్యమయినంతకి పైగా పని చేస్తున్న పొగాకు పరిశ్రమలోనూ, 25 వేలమంది పని చేస్తున్న బిక్కర పరిశ్రమలోనూ యిదే పరిస్థితి వున్నది. రైస్, ఆయిల్ - మిల్లులుకూడా యీ తరగతిలోకే వస్తాయి.

సీజనల్ పరిశ్రమలు కాకపోయినా, విదేశీమార్కెట్లు కొనుగోలుపై ఆధారపడ్డ సైకాగనులు, మాంగనీస్ గనులు, యిసుప రాతి గనుల పరిస్థితి కూడా సీజనల్ పరిశ్రమలవలెనే పోలివుంది. సంవత్సరంలో కొన్ని మాసాలు యీ గనులు మూతపడే వుంటున్నాయి. ఈ గనులపై సుమారుగా లక్షమంది ఆధారపడి ఉన్నారు. ఈ పరిస్థితులవల్ల తిండిలేక బాధపడుతూచావుకేగాలధీమయేవారు ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఎక్కువమంది ఉన్నారు.

అపార సహజ సంపద

కావలసినంత సహజ సంపద ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యకుండా వుంచిన పాపానికితోడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ, పెట్టుబడిదారులూ, వ్యాపారస్తులూ, యీ వెనుకబడిన పరిస్థితుల నాధారం చేసుకుని, చవకగా లభ్యమయ్యే కార్మికులను దోచుకుంటున్నారు. వీరిని మాత్రమే సంవత్సరం పొడవునా పని వుండేవారిని బెదిరించి, అణచివేయజూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కార్మికుల దౌర్భాగ్యానికి యివి మూల కారణాలు.

వీటికితోడు ట్రేడ్ యూనియన్ రంగంలో రాజకీయ విభేదాలు కులమత విభేదాలు సృష్టించి, పోటీ సంఘాలను ఏర్పరచి, వాటికి పోతా పామిచి కార్మికులను చీల్చడంద్వారా, వారిని శాశ్వతంగా ప్రభుత్వానికి, పెట్టుబడిదారులకు బానిసలుగా వుంచజూస్తున్నారు. మంత్రులే కాకుండా పరిశ్రమల యజమానులుకూడా కార్మిక సంఘాలను యేర్పరచి వాటికి నాయకులవుతున్నారు. ఇవి నేటి పరిస్థితుల ప్రత్యేకతలు.

ఈ పరిస్థితుల నుండి బయటపడాలంటే కార్మికులలో వర్గ చైతన్యం పెరిగితేనేతప్ప సాధ్యం కాదు.

కనీస వేతనాలు

ఆంధ్రప్రదేశ్‌లో యిప్పటికి సుమారు ఒక డజను పరిశ్రమలలో కనీసవేతనాలు నిర్ణయించాము. వాటిలో కొన్నింట రోజుకు రు 1.50 నుండి పనే వుంది. అంటే, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సు నిర్ణయాలు రు 125/-లు పైగా నెలకు వుండాలంటే, రోజుకు రు 1-50 న. పైసల వంతున నెలలో 26 రోజులకు రు 39/-లు ఇస్తున్నారన్న మాట.

ఇంత తక్కువగా ఉన్నా యజమానుల ఒత్తిడివలనూ, కార్మికులకు మిలిటెంటు సిఫార్సులను కూడా ప్రభుత్వం లెక్కిస్తోంది. కనీస వేతన కమిటీలకు ఒక్కొక్కసారి, రిమ పరిశ్రమల లెఖలను, సమాఖ్యలను చూపించినా అయినా ప్రభుత్వంమాత్రం వీరికి వంత పాడుతోంది. మార్కెట్లో చవకగా కార్మికులు లభిస్తున్నన్నంతకు' అవసరంగా ఎందుకివ్వాలని ప్రశ్నిస్తున్నారు.

లాభాలతో నిమిత్తంలేని ప్రభుత్వ సర్వీసులలో (హైవేస్, మునిసిపల్ వగైరా) పనిచేసే కార్మికులకు కూడా ప్రభుత్వం యిచ్చే సమాధానం చెప్పడం ఆశ్చర్యకరంగా ఉంది.

కేంద్రప్రభుత్వంకూడా కోట్లకొలది లాభాలు సంపాదిస్తున్న రైల్వేలలోనూ, పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ శాఖలలోనూ కూడా లేబర్ కాన్ఫరెన్సు నిర్ణయాల మేరకు, కనీసవేతనాన్ని ప్రవేశపెట్టలేక పోయింది.

విపరీతమైన జాప్యం

కనీసవేతనాలు, వేజ్ బోర్డునిర్ణయాలు ప్రభుత్వంచే ప్రకటించబడడానికే కొన్ని సందర్భాలలో సంవత్సరం అంతకుపైగా తీసుకుంటున్నాయి. సినిమా పనివారి వేతనాలు సిఫారసు చేయబడి 8 మాసాలయినా యింకా ప్రకటించలేదు. తీరా ప్రకటించిన తర్వాత వాటిని అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సరియైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలేగు.

వ్యవసాయ కూలీల కనీస వేతనాలు నిర్ణయించబడి సంవత్సరం దాటినా వాటిని అమలు జరిపించడానికి ఎట్టి చర్యా తీసుకోలేదు. రైస్, ఆయిల్ మిల్లులలోనూ, మోటార్ రవాణాలోనూ, కార్టరిలలోనూ, పొగాకుకంపెనీలలోనూ, హోటల్సులోనూ ఆంధ్రప్రదేశ్‌లో చాలా ప్రాంతాలలో కనీస వేతనాలు అమలు జరగడంలేదు. దీనికి కారణ మేమిటని అడిగితే,అధికారులు, ప్రభుత్వంకూడా స్పష్టమయిన కార్యక్రమం చేసేవారు, రుజువుపర్చేవారు ఉంటే తప్ప తాము ఎట్టిచర్యా తీసుకోలేమని సమాధానం చెబుతున్నారు. అంటే చట్టాలను అమలుజరిపే బాధ్యత యీ శాఖ ఉద్యోగులకులేదని చెప్పడం తప్ప అన్యం కాదు. ఇది యజమానులతో దండుజేరి ఘోరనీతిస్వ వేరుకాదు.

ఇదివిధంగా వేజ్ బోర్డు నిర్ణయాలను, పి మెంటు ఫ్యాక్టరీలు, బిక్కర ఫ్యాక్టరీలు, నూలు బట్టల మిల్లులు ఏరీ అమలుజరపడం లేదు.

చట్టాలు

ఫ్యాక్టరీచట్టం, పాప్పు అండ్ ఎప్లాయిస్ మెంటు చట్టాలు,పని గంటలు, ఓవర్ టైము చేతనం, శెలవులు, ప్రావిడెంటు ఫండ్, మెటర్నిటీ బెనిఫిట్ చట్టాలు అమలు జరుగని ఫ్యాక్టరీలు, వ్యాపార సంస్థలు అనేకం వున్నాయి.

ఫిర్యాదు చేసి, విచారణకై ఆఫీసుకు వచ్చినప్పుడు యజమానుల సమక్షంలో నిలబడి కార్మికులు గజుపు పరుకోవాలన్న దొక్కటే వీటన్నిటి సమాధానం అంటే అర్థం, బలమైన ట్రేడ్ యూనియన్‌లు వుంటేనే ఈ చట్టాలు అమలుజరుగుతాయి గాని, లేకపోతే అమలుజరగవు అని చెప్పడమే.

చట్టాలకు కేంద్ర ప్రభుత్వం మోటారు రవాణా కార్మిక చట్టాన్ని తెచ్చింది. అది ఆంధ్రలో 1962 ఫిబ్రవరి 1 వ తేదీనే అమలులోనికి వచ్చింది. అయినా దానిని అమలు జరపడానికి రూల్సును యింతవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాయసరచి ప్రకటించలేదు. పైగా ప్రపంచం తీరుకు, యితర చట్టాలకు విరుద్ధంగా ఓవర్‌టైము చేతనం ఒకటిన్నర రెట్లని ప్రకటించింది. ఇటువంటివి మరికొన్ని అప్రగతులుకూడ ఆ రూల్స్‌లో వున్నాయి.

నెలవులు

ఇదివిధంగా చాలాసంవత్సరాలనుండి పండుగ సెలవులసంఖ్యనుతెలిపేస్తూ చట్టం తెస్తామని చెబుతున్నారేగాని, ఇంతవరకు దానికి ఒక రూపం రాలేదు. దీనికి లక్ష్యం ఎవ్వడు నిర్ణయం కానుందో ఎవరికి తెలియదు.

ప్రభుత్వ సర్వీసులలోవున్న వీబ్బంది వేతనాలు, సర్వీసు కండిషన్లు కూడా అన్ని శాఖలలోనూ అభిన్నమైనవిగా చేయబడలేదు. హైవేసు శాఖలో ఆంధ్ర ప్రాంతంలో ఒక రకమైన వేతనాలు, సర్వీసు కండిషన్లు, తెలంగాణా ప్రాంతములో మరొక రకమయిన వేతనాలు సర్వీసు కండిషన్‌లు వెనకటికి అమలులో ఉన్నాయి. ప్రభుత్వ సర్వీస్‌లో ఒకే పని చేసే వారికి, ఒక ప్రాంతంలో ఒక రకం, మరొక ప్రాంతంలో మరొక రకం సర్వీస్ కండిషన్లు, వేతనాలు రాష్ట్రం ఒకటైనా 5 సంవత్సరాలు గడచినా యింకా కొనసాగుతూనే ఉన్నాయి.

(మిగతా 6 వ పేజీలో)

స్వీకారం

రజకజ్యోతి

(విజయవాడనుంచి వెలువడుతున్న పవిత్ర మాసపత్రిక)

ఎడిటర్ : యల్. వి లింగమూర్తి

సం॥ చందా : రు. 4-0-0

♦ ♦ ♦

సమీక్ష

(ప్రాంతీరహిత ప్రజాస్వామ్య మాసపత్రిక, మేనేజింగ్ ఎడిటర్ : కొల్లి శివరామిరెడ్డి, కె తెవరం (పోస్టు) వయా - తేనాలి, గుంటూరుజిల్లా. సం॥ చందా రు. 3-00. విడి ప్రతి 25 న. పై.

చిత్రసీమ

★ విమర్శ ★

జీవితానికి విమర్శ ఒక ఉపాధి. రాజకీయాలూ, పరిపాలనా మొదలగు వ్యక్తుల సాంఘిక ప్రవర్తనదాకా ప్రతిదీ విమర్శకు నిలబడాలి. అప్పుడే జీవితపువిలువలు సవ్యంగా ఉంటాయి. శాసన సభ్యులూ, పత్రికలవారూ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వుంటారు. పార్టీ క్రమశిక్షణపేరా, పక్షపాత దృక్పథంపేరా విమర్శ అణచివేయబడినప్పుడు దేశానికి నష్టం కలుగుతుంది.

కళారంగంలోకూడా విమర్శఅత్యవసరం. రాజకీయరంగంలో లాగే కళారంగంలోకూడా కొందరువ్యక్తులువిమర్శకతీతులన్నట్టుభావించటంఅపాయకరం. తప్పుడు ధోరణులను విమర్శించటం అవసరమైనదే, మంచి ధోరణులను ప్రశంసించటంకూడా అవసరమే. కాని ఒక వ్యక్తికి బలవత్తరమైన ప్రశంసకివర్గం ఉండి ఆవ్యక్తిపనితీరు వాలు యకుండా చేయగల పరిస్థితి ఏర్పడటం అంత మంచిది కాదు.

రాజకీయ రంగంలో ఈనాడువిమర్శ కేమీ తెర్పుచేలేదు. క్రమమైన విమర్శ అక్రమమైన విమర్శకూడా చెయ్యటానికి తగినన్ని రాజకీయ పత్రికలున్నాయి. అదేగా ఒక్కొక్కపత్రికానికి చెందిన పత్రికలు మాత్రమే చదివే వాళ్ళమాట ఏమోగాని అన్నిరకాల పత్రికలూ చూసేవాళ్ళకి రాజకీయ సత్యం తెలుసుకునే అవకాశాలు లేకపోలేదు.

కళారంగంలో నిజమైన విమర్శ బహుకొద్దిగా ఉంటున్నది. ఏ రంగంలోనైనా విమర్శకుడు ప్రజలకూ విమర్శించబడే వారికీ నడిమయాన ఉన్నప్పుడే తన విమర్శద్వారా ఏదో నా ప్రయోజనం సాధించగలుగుతాడు. కాని కళారంగంలో విమర్శకులు ఈ స్థానంలోకి రాలేని స్థితిలో ఉన్నారు. దీనికి సినిమాలు మంచి ఉదాహరణ.

సినిమా చిత్రాలమీద వచ్చే విమర్శే బహుకొద్ది. ఈ విమర్శ పత్రికలలో రావాలి. ఆపత్రికల సినిమాప్రకటనలపై ఆధారపడతాయి. అందుచేత పత్రికలలోని సమీక్షలు చిత్రాలను మెచ్చుకునే ధోరణిలోనే ఉంటాయి. వ్యాపార దృష్టితోచూస్తే అిచ్చరకుడబ్బు బాగావస్తే మంచి పిచ్చరు. జనం దూడ నిరాకరిస్తే చెడ్డ పిచ్చరు. వేరే విమర్శతో పనిలేదు. సాంఘిక జీవితంలో వ్యాపారతత్వ ఇంకా వ్యాపకం లేకపోతే ఇన్ని అదర్శమైన పరిస్థితే. కాని ఈ సినిమాల ప్రభావం సంఘంమీద్కు పురోభివృద్ధికి అనుకోవటానికి అనేక కారణాలు నాబుద్ధికి తోస్తున్నాయి. ప్రధాన కారణం తెలుగులో సాహిత్యం కొన్ని విప్లవ పరిణామాలకు గురి అయింది. గ్రాంథిక భాషావాదాన్ని ఎదుర్కొని పోరాడవలసివచ్చింది; గద్యసాహిత్యాన్ని పెంచుకురావలసి వచ్చింది. పాశ్చాత్య ప్రభావాలను జీర్ణం చేసుకోవలసి వచ్చింది. ఇవన్నీ సాహిత్యంలో విప్లవ పరిణామాలే. ఈ పరిణామాలురాక పూర్వంరచయితఅంటే కవిఅన్నమాటే; భావంటే "గ్రాంథిక మే". సాహిత్యమంటే యింతమించు పురాణ కథలే.

ఇటువంటి విప్లవదశలు దాటివచ్చిన పెనుకి సాహిత్యానికి ప్రశంసలు వచ్చినంతగా విమర్శలు వచ్చే అవకాశం లేకపోయింది. ఎందుకంటే అందరూ "అభిమానులే". ఒకరకం అభిమానులు వెనకబడితే మరొకరకం అభిమానులు వచ్చారు. అభ్యుదయవాదమూ, వాస్తవికవాదమూ వచ్చి సాహిత్యం మరొకచిన్న విప్లవం లేవదీసింది. ఈ పొంగు చల్లారే సమయానికి సాహిత్యంలోకి కూడా వ్యాపారదృష్టి వచ్చేసింది.

ఈనాడు మంచి సాహిత్యం అన్నదానికి ప్రమాణం ఏమిటి? పత్రికలలో ఒక నవల సీరియల్‌గా ప్రచురణ అవుతున్నప్పుడు పత్రికకు గిరాకీ హెచ్చితే అది మంచిరచన. పుస్తకాలకు అమ్మకం ఉన్నంతకాలమూ వాటి మంచి చెడ్డలతో ఎవరికీ సంబంధంలేదు. లైబ్రరీలు జాస్తికావటంచేత పుస్తక ప్రచురణ లాభసాటివ్యాపారమయింది. పుస్తకాలమ్మి లక్షలు సంపాదించిన వారున్నట్టు వినికిడి. రచయిత నాలుగు డబ్బులు సంపాదించుకోవటమే ఆశయంగా పెట్టుకున్నట్టయితే పత్రికమరు సంపాదించుకుని అతిడి అభిరుచులను తృప్తిపరచటం మంచిది. ఒకవేళ రచయితకు ఏవన్నా ఆదర్శాలున్నప్పటికీ తన రచనలు ప్రచురించే పత్రికగాని, ప్రచురణ కర్తగాని లేకపోతే ఈ ఆదర్శాలు అడవిగాచిన వెన్నెలే.

కొంచెం ఆలోచిస్తే, ఉత్తమ ప్రపంచ సాహిత్యం ఇటువంటి పరిస్థితులలో వెలువడలేదన్నది స్పష్టపడుతుంది. ఉత్తమ సాహితీపరులందరూ పోతన్నగారిలాగా హాలికులూ, కందమూలకాన్ధాలికులూ అయినారని కాదు వాళ్ళ తపోరచనలకు ఒక పరమార్థం ఉంచుకుని, విమర్శకుల మన్ననలను అందుకుంటూ జీవితాన్ని ముందుకు నడిపించడానికి పనికివచ్చే రచనలు చేశారు. అటువంటి కృషిలో మునిగితేలారు.

అటువంటి కృషిచేసేవారు మనకు ఉన్నారు. కాని దాన్ని అర్థంచేసుకుని ఎత్తిచూపేవారు కనిపించటంలేదు. విమర్శ అంటే వడపోతటమూ, గాడిదలనూ గుర్రాలనూ వేరుచెయ్యటమూ లాంటి ప్రక్రియ అయినట్టయితే అప్రక్రియ తగినంతగా సాగటంలేదు.

పత్రికల సంఖ్య అపారంగా పెరుగుతున్నదేగాని సాహిత్యప్రియత్వం పెంపొందటంలేదు. ఇతర భాషలకు చెందిన ఉత్తమ సాహిత్యం తెలుగులోకి అనువాదం అయి ప్రచారం కావటం తెలుగుజాతి యొక్క దృష్టి వికాసానికి తార్కాణమయినట్టయితే, తెలుగు వారిదృష్టి విసిందంటంలేదని అనుకోవాలి.

ప్రపంచ సాహిత్యం ఇంగ్లీషులో లభ్యం కావటం లేదా, దాన్ని మన వాళ్ళు చదవటం లేదా అనవచ్చు. ఇది ఈనాడు కొత్తగా సాగినది కాదు. కొత్తగా పతనాసక్తి అలవరుచుకున్న వారిలో రాదగినమార్పు రావటంలేదు. ఇది వస్తే నేగాని పతనాసక్తి పార్థకం కాదు.

స్వీకారం

రజకజ్యోతి

(విజయవాడనుంచి వెలువడుతున్న పవిత్ర మాసపత్రిక)

ఎడిటర్ : యల్. వి లింగమూర్తి

సం॥ చందా : రు. 4-0-0

♦ ♦ ♦

సమీక్ష

(ప్రాంతీరహిత ప్రజాస్వామ్య మాసపత్రిక, మేనేజింగ్ ఎడిటర్ : కొల్లి శివరామిరెడ్డి, కె తెవరం (పోస్టు) వయా - తేనాలి, గుంటూరుజిల్లా. సం॥ చందా రు. 3-00. విడి ప్రతి 25 న